
# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

శనివారం | 14| మార్చి | 2026 | పేజీలు: 8




## చరిత్ర పుటల్లోకి కృష్ణా రైల్వే వంతెన



3 లో





3 లో

# రహదారి భద్రతలో జిల్లాను నెం.1గా నిలబెడదాం

- సమష్టి కృషితో ప్రమాదాలను అరికడదాం
- ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలి
- 123 బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- క్షతగాత్రులకు సత్వర వైద్యం అందేలా పటిష్ట ప్రణాళిక
- విస్తృత అవగాహన కార్యక్రమాల్లో రవాణా, పోలీసు శాఖల కృషి భేష్
- రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

-విజయవాడ, మనంన్యూస్



## పకడ్బందీగా పది పరీక్షలు

5 లో

- 27,360 మంది విద్యార్థులకు 149 సెంటర్లు
- వేసవి నేపథ్యంలో ప్రత్యేక సౌకర్యాల కల్పన
- నో మొబైల్ జోన్లుగా పరీక్షా కేంద్రాలు
- 9154970454 నంబరుతో జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

-విజయవాడ, మనంన్యూస్

## ఎమ్మెల్యే వసంత ఓటమికి పనిచేస్తా

▸ కోగంటి సత్యం



4 లో



3 లో

## మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శనీయం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- డ్వాక్రాసంఘాలు ఏర్పాటు చేసి బలోపేతం చేసిన ఘనత సీఎందే
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ, తానా ట్రెజరర్ కె.రాజా




2 లో

# ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షుడిగా వీరవల్లి



జగ్గయ్యపేట మార్చి 13 మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఐ వి ఎఫ్ కార్యాలయం నందు సమావేశం లో జిల్లా అధ్యక్షులు బొడ్డు మురళి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయటం జరిగింది.ఐ వి ఎఫ్ ఆధ్యాత్మిక కమిటీవైస్ ప్రెసిడెంట్ పేరూరి వెంకట లక్ష్మీ నరసింహారావు, ఐ వి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా కోశాధికారి పెనుగొండ రామకృష్ణ, ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసరరావు, కార్యదర్శి రాయపూడి రమేష్గా నిమించారు. గౌరవ సలహాదారులుగా మారం శ్రీనివాస్ రరావు, గౌరవ అధ్యక్షులు నకరికంటి తిరుపతిరావు ను ఎన్నిక కొన్నారు. వారిని ఐ వి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా నేతలు పేరూరి వెంకట లక్ష్మీ నరసింహారావు, కంభం పాటి రవి కుమార్, చాట రమేష్ వారిని అభినందించారు.

# దశాబ్దాల న్యాయవాదుల పోరాటానికి తెర

- జగ్గయ్యపేట జూనియర్ సివిల్ కోర్టు పరిధిలోకి పెనుగంచిప్రోలు
- ఫలించిన బార్ అధ్యక్షుడు అన్నెపాగా సుందరరావు నిర్విరామకృషి



జగ్గయ్యపేట, మార్చి 13 మనం న్యూస్: జగ్గయ్యపేట జూని యర్ సివిల్ కోర్టు పరిధిలోకి పెను గంచిప్రోలు మండలాన్ని చేరుస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 1987 నుంచి ఇప్పటి వరకు నంది గామ జూనియర్ సివిల్ కోర్టు పరి ధిలో పెనుగంచిపోలు మండలం కొనసాగుతూ వచ్చింది. భౌగోళికం గా జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న పెనుగంచిప్రోలు నందిగామ పరిధిలోకి అప్పట్లో చేర్చారు. అప్పటినుంచి బార్ అసోసియేషన్లు పెనుగంచిప్రోలును జగ్గయ్యపేట సివిల్ పరిధిలోకి తీసుకురావాలని ఉద్యమిస్తు న్నారు. బార్ అసోసియేషన్ అధ్య క్షుడిగా అన్నెపాగ సుందర్ రావు ఎన్నికయ్యాక తీవ్రంగా ప్రయత్నిం చారు. తాజాగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పెనుగంచి ప్రోలుని జగ్గయ్యపేట జ్యూరి డిక్షన్ లో కలుపుతూ రాజపత్రాన్ని విడు దల చేసింది. శుక్రవారం జగ్గయ్య పేట బార్ అసోసియేషన్ అధ్య క్షుడు అన్నెపాగ సుందరావు రాష్ట్ర సచివాలయంలో న్యాయశాఖ కార్యదర్శి జీ ప్రతిభాదేవి చేతుల మీదుగా రాజపత్రాన్ని అందుకు న్నారు. ఈ సందర్భంగా సుందర్ రావు మాట్లాడుతు దశాబ్దాలుగా న్యాయవాదులు చేస్తున్న పోరాటం సఫలమైందని ప్రభుత్వం పెనుగ చిప్రోలును జగ్గయ్యపేట జూని యర్ సివిల్ కోర్టు పరిధిలోకి చేరుస్తూ నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. న్యాయవాదుల ఆకాంక్షల అనుగుణంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తీవ్రంగా ప్రయత్నించానని, న్యాయశాఖ అధికారులు పలువురు న్యాయమూర్తులు అందించిన సహకారం వల్ల ఈ సమస్య పరిష్కారమైందని చెప్పారు. పెనుగంచిప్రోలు జగ్గయ్యపేట పరిధిలోకి రావడం వల్ల అనేక మంది జూనియర్ న్యాయవాదు లకు పని లభిస్తుందని పెనుగంచి ప్రోలు మండల కక్షిదారులకు ఇ బ్బందులు కూడా తొలగుతాయని స్పష్టం చేశారు. ఈ పోరాటానికి సహకరించిన న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన నేత కటారి హరిబాబుకు జన్మదిన

## శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 13 మనం న్యూస్ : ప్రముఖ జనసేన నేత, మాజీ ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కటారి బాబు పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, వారి సతీమణి సామినేని విమల భాను లు హరిబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో హరిబాబు జన్మదిన పురస్కరించుకొని కటారి హరిబాబు చేత కేకు ను కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, వారి సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను లు, హరిబాబును కు ఆత్మీయ సత్కారం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, సీనియర్ జనసేన నేత చిలుకూరి శ్రీనివాసరావు, జాగు జనార్ధన్, ఈ మని కిషోర్ , పరమయ్య, నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- డ్వాక్రాసంఘాలు ఏర్పాటు చేసి బలోపేతం చేసిన ఘనత సీఎందే
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ, తానా ట్రెజరర్ కె.రాజా




విజయవాడ,మార్చి 13 (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనలు అన్ని మహిళా సంక్షేమంపైనే ఉన్నాయని తెలిపారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎన్ఎస్సీ కళ్యాణ మండపంలో తానా ట్రెజరర్ కుకుర్తి రాజా ఆర్థిక సహాయంతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కు ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ హాజరై మహిళలకు కుట్టు మిషన్లను అందచేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తాము గెలిచి అధికారంలోకి వచ్చిన నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పార్టీ నాయకులు ఎల్లప్పుడు ప్రజల మధ్యనే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్యం చెబుతుంటారన్నారు. గతంలో రాజా ఆధ్వర్యంలో వ్యవసాయ కిట్లను కూడా పంపిణీ చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపునకు రాజా స్పందించి తాను సంపాదించిన దాంట్లో నుంచి పేదలకు ఉపయోకరంగా ఉండే కుట్టుమిషన్లు అందచేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో నియోజకవర్గంలోని పేద మహిళలకు ఎన్నో కుట్టుమిషన్లను అందచేశారని చెప్పారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకుని అమెరికాలో స్థిరపడిన వారు ఇక్కడ ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. కరోనా సమయంలో చాలా మందికి ఆక్సిజన్ సిలెండర్లను సైతం రాజా ఆధ్వర్యంలో అందచేశారని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ కుట్టుమిషన్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో అనేక విధ్వంసాలు జరిగాయన్నారు. జగన్ పాలనలో సరఫరా చేసిన కల్తీ మద్యం వల్ల లక్షలాది మంది మరణించారన్నారు. ఆ కల్తీ మద్యం వల్ల నేటికి చాలా మంది అనారోగ్యానికి గురయ్యారని చెప్పారు. జగన్ ఐదు సంవత్సరాల పాలనలో యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారన్నారు. జగన్ చేసిన విధ్వంసం నుంచి బయటపడానికి రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పీ-4 కార్యక్రమం ద్వారా పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజల కష్టాలు, సుఖాల్లో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దె క్రాంతికుమార్, చెన్నుపాటి గాంధీ, రత్నం రమేష్, ముమ్మనేని ప్రసాద్, దయాల శిరీష గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, మైలుమూరి పీరుబాబు, సొంగా సంజయ్ వర్మ, నందిపాటి దేవానంద్, కొర్ర అప్పన్న, దాసరి గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు. తానా ట్రెజరర్ కుమర్తి రాజా మాట్లాడుతూ తెలుగు ప్రజల సేవే లక్ష్యంగా తానా పనిచేస్తుందన్నారు. ఇప్పుడు సహాయం పొందిన వారు మరోకరికి సహాయం చేయాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో రైతులకు ఉపయోగపడే యంత్ర పరికరాలను అందచేయడంతో పాటుగా వైద్య శిబిరాలను తానా ఆధ్వర్యంలో గతంలో నిర్వహించామన్నారు. తానా సభ్యులందరి సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని చెప్పారు.

# ప్రజాస్వామ్య పాలనకు ప్రతిబింబం 'ప్రజాదర్బారు'



- పెనుగంచిప్రోలు లో 112 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట మార్చి 13 మనం న్యూస్ : జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక అయిన ప్రజాదర్బారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 112 మంది ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలు సమర్పించిన అర్జీలలో ఇళ్ల నిర్మాణం, ఇళ్ల స్థలాలు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి అవకాశాలు, పెన్షన్లు, దివ్యాంగుల సర్టిఫికెట్లు, వివిధ రెవెన్యూ సేవలు వంటి అంశాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూప్రజల నుంచి వచ్చిన అర్జీలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసి బాధ్యతాయుతంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, అధికారులు మరియు సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాదర్బారు వేదికలో అన్ని శాఖల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధీ, ఎంపీడీవో, ఎమ్మార్వో తదితర అధికారులు,సొసైటీ చైర్మన్ డి .లక్ష్మణరావు , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతల సీతారామయ్య , అలాగే ఇతర మండల మరియు గ్రామస్థాయి అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఓబీసీ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 16 న పార్లమెంట్ ముట్టడి



- 18 న ఢిల్లీ లో ఓబీసీ ల జాతీయ సదస్సు
- ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్

గాంధీనగర్ మార్చి 13 మనం న్యూస్: ఓబీసీ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 16 ,1718 వ తేదీ లలో చేపడుతున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాల న్ని విజయవంతం చేయాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం విజయవాడ లోని ఓబీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో వరప్రసాద్ యాదవ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సమగ్ర జనగణనలో ఓబీసీ కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయానికి విరుద్ధంగా ఈ సంత్సరం జనవరి 22న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నోటిఫికేషన్లోని 12వ ప్రశ్నలో గృహ యజమాని ఒకరు ఎస్సీ, ఎస్టీ లలో ఏదో ఒకటా లేదా ఇతరులా అని అడిగి, ఇతరులంటే ఓబీసీ అని అడగజ్బు పోవటం ఏమిటని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ప్రశ్నించారు. సామాజిక ,ఆర్థిక సర్వేలో ఓబీసీ కుల గణన నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం గజిట్లోని 12వ కాలంలో ఓబీసీ అనే పదాన్ని చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో 54% జనాభా కల్గి ఉన్న ఓబీసీ ల ఆర్థిక అసమానతలు తొలగించేందుకు కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని ఓబీసీ కులాల విద్యార్థులకు జాతీయ విదేశీ విద్యార్శిప్ స్కీమ్ అమలు చేయాలని కోరారు. ప్రతి ఏటా ప్రతి రాష్ట్రం నుంచి 500 మంది విద్యార్థులకు ఈ స్కాలర్శిప్ ఇది అమలు చేయాలన్నారు. యూనివర్సిటీల్లో విద్య నభ్యసించే ప్రతి పరిశోధక విద్యార్థికి నెలకు 30 వేల రూపాయల స్టైఫెండ్ ఇవ్వాలని కోరారు. పరిశోధన విద్యకు ప్రాధాన్యత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ యాదవ్ కోరారు. పార్లమెంట్, శాసనసభల్లో ఓబీసీ లకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఓబీసీ బిల్లు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేందుకు పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ బిల్ ప్రవేశ పెట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ లలో ఖాళీగా ఉన్న ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 18 న ఢిల్లీ లోని కానుస్ట్యూషన్ క్లబ్ లో ఓబీసీ జాతీయ సదస్సు ను నిర్వహిస్తున్నట్లు వరప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సదస్సు లో కేంద్రమంత్రులు, ఎంపీ లు, వివిధ పార్టీల జాతీయ నాయకులు, పాల్గొంటారు. అలాగే రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, పాక సత్యనారాయణ లు వివిధ అంశాలపై ప్రసంగిస్తారని వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఓబీసీ ల రాజ్యాంగ బద్ధమైన హక్కులను సాధించుకునేందుకు ఓబీసీ విద్యార్థులు, యువత, మహిళలు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున చలో ఢిల్లీకి తరలి రావాలని వరప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో ఓబీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నవ సుబ్బారావు, ఏపీ రాష్ట్ర కార్యదర్శి పీరయ్య, ఏపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మనుబర్తి లలిత, నగర అధ్యక్షురా లు రూప, గుంటూరు నగర అధ్యక్షురాలు శైలజ,జాతీయ కార్యవర్గ సభ్యులు బత్తుల కాశీవిశ్వనాథ్, ఏపీ రాష్ట్ర ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మొల్లమాంబ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే



జగ్గయ్యపేట,మార్చి 13 మనం న్యూస్ః పెనుగంచిప్రోలు మండలం గ్రామంలో కుమ్మరి బజారులో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని స్థానిక నేతలతో కలిసి మొల్లమాంబ (మొల్ల) విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించిన కవయిత్రి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం తెలుగు భాషకు గొప్ప ఆభరణమని తెలిపారు. సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించి సాహిత్య రంగంలో చిరస్థాయిగా నిలిచిన మహనీయురాలని కొనియాడారు. తెలుగు సాహిత్య సంపదను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత కవయిత్రి మొల్లమాంబ జీవితం నుండి స్ఫూర్తి పొందాలని ఎమ్మెల్యే రాజగోపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కూటమి నాయకులు ,కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర పుటల్లోకి కృష్ణా రైల్వే వంతెన



మొదటి పేజీ తరువాయి

విజయవాడ,మార్చి,13 (మనం న్యూస్)ః బెజవాడ రైలు జంక్షన్ కోసం కృష్ణా నదిపై నిర్మించిన తొలి రైల్వే వంతెన ఇక కనుమరుగు కానుంది. ఇది అత్యంత పురాతన రైల్వే బ్రిడ్జ్, దీనిని కృష్ణా బ్రిడ్జ్ అని కూడా పిలుస్తారు. ఈ చారిత్రాత్మక వంతెన నిర్మాణం 1893 మార్చి 17న మీటర్ గేజ్ రైల్వే కోసం ప్రారంభమైంది. తర్వాత 1897లో మద్రాస్-బెజవాడ (ప్రస్తుత విజయవాడ) రైల్వే మార్గం అభివృద్ధి కోసం దీనిని మిక్స్డ్ గేజ్గా మార్చారు. ఈ వం తెన అప్పటి బ్రిటిష్ కాలంలో దక్షిణ భారత రైల్వే రవాణా అభివృద్ధికి ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. నేటికీ ఇది బెజవాడ వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. చెన్నై న్యూ ఢిల్లీ గ్రాండ్ ట్రంక్ మార్గంలో 80వ దశకంలో కొత్త బ్రిడ్జిల నిర్మాణం జరిగింది. ప్రస్తుతం వాటి మీద రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. పాత రైలు వంతెన నిర్మాణ పనుల పర్యవేక్షణ కోసం ప్రస్తుతం గాంధీ కొండగా పిలిచే గుట్టపై చీఫ్ ఇంజనీర్ బంగ్లా ఉండేది. పాతికేళ్ళ క్రితం వరకు అక్కడ పర్యవేక్షక ఇంజనీర్ బంగ్లా ఉండేది. 1989 వరకు ఈ రైలు వంతెన వినియోగంలో ఉంది. 1993లో డి కమిషన్ చేశారు. రైలు బ్రిడ్జి నిర్మాణానికి అత్యంత విలువైన లోహాలను వినియోగించారు. వాటిని దక్కించుకున్న వారు వెస్ట్ నియోజక వర్గానికి చెందిన వ్యక్తి అత్యంత సంపన్నులుగా మారారు. ఒక్కో పిల్లర్ కూల్చడానికి 15రోజుల సమయం పట్టొచ్చు. వంతెన కు రెండు వైపులా ఎత్తైన వాచ్ టవర్లు కూడా ఉంటాయి. పురాతన వారసత్వ కట్టడాలను కాపాడకుండా కూల్చివేయడం పై పలు విమర్శలు వస్తున్నాయి

# రహదారి భద్రతలో జిల్లాను నెం.1గా నిలబెడదాం

**- సమష్టి కృషితో ప్రమాదాలను అరికడదాం**

**- ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలి**

**- 123 బ్లాక్స్పాట్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి**

**- క్షతగాత్రులకు సత్వర వైద్యం అందేలా పటిష్ట ప్రణాళిక**

**- విస్తృత అవగాహన కార్యక్రమాల్లో రవాణా, పోలీసు శాఖల కృషి భేష్**

**- రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




విజయవాడ,మార్చి,13,(మనం న్యూస్)ః జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించి రహదారి భద్రతలో ఎన్టీఆర్ జిల్లాను నెం.1 స్థానంలో నిలబెట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్సీ) సమావేశం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో రహదారి ప్రమాదాలు, ఎన్ఫోర్స్మెంట్, హిట్ అండ్ రన్ స్కీమ్ అమలు, ఈ-డిటైల్ యాక్సిడెంట్ రిపోర్టు (ఢ ్రఅఖ) తదితరాలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. గతేడాది 1,105 రహదారి ప్రమాదాలు జరగ్గా 373 మరణాలు సంభవించాయని, 967 మంది క్షతగాత్రులయ్యారని అధికారులు వివరించారు. ఈ ఏడాది మొదటి రెండు నెలల్లో 171 ప్రమాదాలు జరగ్గా.. 58 మరణాలు నమోదయ్యాయని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులతో పాటు డీఆర్సీసీ ఇతర భాగస్వామ్య పక్షాలు పటిష్ట సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందన్నారు. స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరక్కుండా పటిష్ట కార్యాచరణ అవసరమన్నారు. 38 శాతం ప్రమాదాలు ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని.. ఈ నేపథ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో పోలీసు, రవాణా శాఖలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. 2025లో నోటిఫై చేసిన 123 బ్లాక్స్పాట్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. ఎన్హెచ్-16లో 20, ఎన్హెచ్-65లో 38, ఎన్హెచ్-30లో 10 బ్లాక్ స్పాట్లున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి మున్ముందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఫుట్ఓవర్ బ్రిడ్జ్, అండర్పాస్లపై ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## ట్రాఫిక్ డేటా సమగ్ర విశ్లేషణతో కార్యాచరణ: సీపీ ఎస్వీ రాజశేఖర బాబు

జిల్లాలో ముఖ్యంగా విజయవాడలో ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు రియల్టైమ్ డేటాను విశ్లేషిస్తున్నామని.. ఆ ఫలితాల ఆధారంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామన్నారు. ప్రయాణికుల భద్రత ప్రధానంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రహదారుల వెంబడి ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రమాదాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిస్టమాటిక్ పార్కింగ్పై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు సీపీ రాజశేఖరబాబు వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్పోర్టు కమిషనర్ (డీటీసీ) ఎం.పురేంద్ర, డీసీపీ (ట్రాఫిక్) షేక్ షెరీన్ బేగం, ఆర్టీవో ఆర్.ప్రవీణ్, ఎంవీఐలు ఎంవీఎన్ రాజు, మొహమ్మద్ అలీ, పూర్ణిమ, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శనీయం

- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మార్చి, 13,(మనం ప్రతినిధి)ః తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శనీయమని.. అపారమైన జ్ఞానంతో రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా రచించి, సామాన్యులకు కూడా సాహిత్య రుచిని చూపించారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశమందిరంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ సాహిత్య సేవలను స్మరించుకున్నారు. మొల్ల రామాయణం నేటికీ అత్యంత ప్రాచుర్యం పొందిన, తేట తెలుగు కావ్యాలలో ఒకటిగా నిలిచిపోయిందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో



ఎం.లక్ష్మీనరసింహం, బీసీ సంక్షేమం, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కాకాని ఆశయ సాధన సమితి చలివేంద్రం ఏర్పాటు

**• సమితి సేవలను ప్రశంసించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**(విజయవాడ,మార్చి,13,మనం న్యూస్):** వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సందర్శకులకు చల్లని మజ్జిగ అందించేందుకు కాకాని ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కాకాని ఆశయ సాధన సమితి ఛైర్మన్ డా. తరుణ్ కాకాని తదితరులతో శుక్రవారం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4లో భాగంగా ఇప్పటికే కాకాని ఆశయ సాధన సమితి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. వేసవి కాలంలో కలెక్టరేట్ సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే భావంతో ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే వసంత ఓటమికి పనిచేస్తా



**• కోగంటి సత్యం**

**విజయవాడ, మార్చి 13 (మనం న్యూస్):** విజయవాడకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యన్నారాయణ మరో మారు రాజకీయ దుమారాన్ని రేపారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలోని సయ్యద్ హజరత్ షాబుఖారీ బాబా దర్గాలో రంజాన్ తోఫా పంపిణీలో పాల్గొన్న అనంతరం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తనకు రాజకీయాల్లో, ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తే, కమ్యూనిస్టు పార్టీ నుండి మాత్రమే పోటీ చేస్తానని వెల్లడించారు. అది కూడా, తాను మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ని ఓడించడానికే పని చేస్తానన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిజాయితీగా వ్యవహరించి, ఇప్పుడు ఎమ్మెల్యే వసంత అక్రమాలకు కొమ్ముకాస్తున్నారంటూ విమర్శించారు. తమ పొలాల్లో మట్టి త్రవ్వుకోవాలన్నా. ఎమ్మెల్యే అనుచరుడు కోటేశ్వరరావు కి 60 శాతం కమీషన్ ఇచ్చే దౌర్భాగ్య పరిస్థితిలో రైతులు ఉన్నారని కోగంటి సత్యం మండిపడ్డారు. మట్టి కూడా అమ్ముకుంటూ అక్రమాలకు తెగబడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ని ఓడించడానికి ఏసుక్రీస్తు, అల్లా, అమ్మవారు దీవెనలు ఉంటాయని కోగంటి సత్యం ముక్తాయింపు ఇచ్చారు.

# స్పెషల్ కలెక్షన్ డ్రైవ్‌లో 250 కేజీల సింగల్ యూస్ ప్లాస్టిక్ సేకరణ

**విజయవాడ,మార్చి,13,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కనకదుర్గమ్మ దేవాలయం వద్ద సింగిల్ యూస్ ప్లాస్టిక్ కలెక్షన్ డ్రైవ్ ను కోకో కోలా బేవరేజెస్ సంయుక్త ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కె. షమ్మీ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని విస్తృతంగా ప్రజలు అవగాహన కల్పించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని అందులో భాగంగా శుక్రవారం ఉదయం కనకదుర్గమ్మ దేవాలయం వద్ద ఒకసారి తాగి పడేసిన శీతల పానీయాల బాటిల్లను సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. అందులో భాగంగా 250కేజీ ప్లాస్టిక్ ను సేకరించరాని అన్నారు. ఈ కార్యక్రమంలో కోకోకోలా బెవరైజెస్ నేషనల్ హెడ్ తుషారంజన్ పట్నాయక్, సంస్థ ప్రతిష్టానం ఎన్జీవో సభ్యులు, శానిటరీ సూపర్వైజర్ సోమిరాజు, పాల్గొన్నారు.




# అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్

**కంచికచర్ల మార్చి 13 (మనం న్యూస్):** మండల పరిధిలోని పరిటాల గ్రామ సమీపంలోని అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం స్పోర్ట్స్ డే నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కే.రామమోహనరావు తెలిపారు. విద్యార్థినినీ, విద్యార్థులకు కబడ్డీ,వాలీబాల్,త్రో బాల్,లాంగ్ జంప్, షార్ట్ పుట్, టెన్నికాయిట్, బాడ్మింటన్, చెస్,క్యారమ్స్ మొదలగు స్పోర్ట్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యా పొందేవిధంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.






కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ మాట్లాడుతూ,విద్యార్థులు ఈ మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా వివిధ రకాల స్టాలల్స్ కుడా ఏర్పాటు చేసారని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా టీం కోఆర్డినేషన్ మరియు మేనేజ్మెంట్ స్కిల్స్ వంటి వాటిని పెంపొందించుకోవచ్చునని తెలిపారు.గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగాలకు సంబంధించి శుక్రవారం ఫైనల్స్ నిర్వహించి అనంతరం గెలుపొందిన విజేతలకు రామమోహన రావు,ప్రిన్సిపాల్ శశిధర్ మొమెంటోలు, మెడల్స్ మరియు ప్రశంసాపత్రాలను విద్యార్థులకు అందచేసి అభినందనలు తెలియజేశారు.అనంతరం అధ్యాపకులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు మరియు మొమెంటోలు అందజేశారు.కబడ్డీ పోటీలలో సి యస్ యమ్ మరియు సి ఐ సి బ్రాంచ్ విద్యార్థులు, వాలీబాల్ పోటీలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు,ఉమెన్స్ త్రో బాల్స్ విభాగం లో ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులు విన్నర్స్ గా,కబడ్డీ రన్నర్స్ గా సిఎస్సి బ్రాంచ్ విద్యార్థులు విజయం సాధించారు.ఈ కార్యక్రమం లో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్ పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ కమెండేషన్ డిస్క్- 2026 ప్రదానం

**అమరావతి, మార్చి 13, (మనం ప్రతినిధి):** విధి నిర్వహణలో విశిష్ట సేవలు, అత్యుత్తమ ప్రతిభకనబరిచినందుకు పోలీసు సిబ్బందికి ‘డీజీపీ కమెండేషన్ డిస్క్- 2026‘ను ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ ప్రకటించింది. పోలీసు శాఖలో అత్యున్నత ప్రతిభ, ధైర్యసాహసాలు, సర్వీసులో నిబద్ధత ప్రదర్శించిన వారికి ప్రతి సంవత్సరం గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ కేటగిరీలో ఈ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ ఏడాది బ్రాంజ్ కేటగిరిలో ఇప్పటి వరకూ ముగ్గురు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. డీజీపీ ప్రధాన కార్యాలయంలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ అవార్డుకు ఎంపికైన వారికి ‘డీజీపీ కమెండేషన్ డిస్క్‘ లను ప్రధానం చేశారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా ఈ నెల 7వ తారీఖున ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోగల పండిట్ నెహ్రూ బస్టాండ్ బయట ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ డార్మిటరీలో రూమ్ నంబర్ 9ని తనిఖీ చేస్తుండగా... గదిలో అనుమానాస్పద కదలికలతో వ్యవహరిస్తున్న తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, రామన్నగూడెంకు చెందిన కనకం మురళిని ప్రశ్నిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ను తోసివేసి.. సంచిలోంచి తుపాకీ తీసి కాల్చడానికి యత్నించగా... సాంకేతికలోపంతో లాక్ ఓపెన్ కాకపోవడం వల్ల తుపాకీ ఫైర్ కాలేదు. ముద్దాయి తప్పించుకునే ప్రయత్నంలో




జనాలను కాల్చివేస్తానంటూ బెదిరిస్తూ పారిపోతున్న ముద్దాయిని వెంబడించి, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అత్యంత చాకచక్యంగా, ధైర్యసాహసాలతో అదుపులోకి తీసుకున్న ఎం. కృష్ణకుమార్, పీసీ-2223, సిటీ టాస్క్ ఫోర్స్ విజయవాడ... ఎం.వి. సారధి నాయక్, హెచ్ సీ-2381, కృష్ణలంక పోలీస్ స్టేషన్, విజయవాడ... పి. మనోహర్, హెచ్ సీ-95, ఈగల్ విభాగంలకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కమెండేషన్ డిస్క్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, ముద్దాయిని అదుపులోకి తీసుకోవడంలో పోలీసులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, తెగువ అభినందనీయమని ప్రశంసించారు. విధి నిర్వహణలో పోలీసులు చూపిన నిబద్ధత, అప్రమత్తత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రాజీవ్ కుమార్ మీనా (అ్యఖిర్యెఖఖ) సీఐడీ విభాగాధిపతి రవిశంకర్ అయ్యన్నార్, అడిషనల్ డీజీ శాంతి భద్రతలు ఎన్. మధుసూదనరెడ్డి, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, విజయవాడ నగర కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పండగలా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్

- అన్నదాతల ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ
- పథకంతో రైతుల ఆర్థిక స్థిరత్వానికి చేయూత
- జిల్లాలో రైతు కుటుంబాలకు రూ. 67.69 కోట్లు లబ్ధి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




మైలవరం,మార్చి,13,(మనం న్యూస్): అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ద్వారా అన్నదాతల ఆర్థిక స్థిరత్వానికి చేయూత లభిస్తోందని.. ఇలాంటి పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం శుక్రవారం మైలవరం నియోజకవర్గంలోని వెల్వడం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాని, ముఖ్యమంత్రి ప్రసంగాలను వర్చువల్ గా తిలకించారు. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతు క్షేమం, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపుతున్నాయన్నారు. విత్తు నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ చేయిపట్టి నడిపిస్తున్నాయని.. ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్ లు ఇలా అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. రైతులకు రుణభారం లేకుండా చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలోనూ ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోందని వివరించారు. అన్నదాత సుఖీభవ కింద ఇప్పుడు మూడో విడతలో 1,18,629 మంది లబ్ధిదారులకు రూ. 4 వేలు చొప్పున రూ. 47.45 కోట్లు లబ్ధి జరిగిందని.. అదేవిధంగా పీఎం కిసాన్ కింద 1,01,200 మంది లబ్ధిదారులకు రూ. 2 వేలు చొప్పున రూ. 20.24 కోట్లు జమవుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.




### ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం: శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్

ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేయడం జరుగుతోందని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఈ విడత అన్నదాతలకు రూ.16.80 కోట్ల ఆర్థిక సహకారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం పేదలు, రైతుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోందన్నారు. డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతను అన్నదాతలకు చేరువచేస్తోందని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ తో అమలువుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గానికి సంబంధించి 30,241 రైతు కుటుంబాలకు రూ. 16.80 కోట్ల ఆర్థిక సహాయానికి సంబంధించిన మెగా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఏటీఎంఏ పీడీ మాధవీలత, వ్యవసాయ శాఖ అధికారులు ఎం.శ్రీనివాసరావు, స్థానిక నేతలు, రైతులు పాల్గొన్నారు.

# గ్యాస్ కంపెనీలను తనిఖీ చేసిన తాసిల్దార్



జగ్గయ్యపేట మార్చి 13 మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణంలోని గ్యాస్ కంపెనీలను తహసిల్దార్ మనోహర్ సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ లు నిర్వహించారు. గ్యాస్ బుకింగ్ టోల్ ఫ్రీ నెంబర్లు కావటం లేదని అలాంటివారికి గ్యాస్ కంపెనీ వద్ద బుకింగ్ చేసుకోమని సూచించారు .రోజువారి బుకింగ్, డెలివరీ అవు తున్న తీరును పరిశీలించారు. 48 గంటల్లో సిలిండర్లు సరఫరా అవుతాయని, ప్రజలందరూ ఆందోళన చెందవద్దని తహసిల్దార్ కోరారు.

# సైబర్ నేరాల కట్టడికి వీడియో ప్రచార చిత్రాల ఆవిష్కరణ




అమరావతి, మార్చి 13,(మనం ప్రతినిధి): సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు సహా ఇతర ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విశాఖ పోలీసులు రూపొందించిన వీడియో ప్రచార చిత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం రాత్రి జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఈ వీడియోలను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీని అభినందించారు. మొత్తంగా 24 రకాల సైబర్ నేరాల మోడస్ ఆపరేండీపై 24 రకాల షార్ట్ ఫిలింలను విశాఖ పోలీసులు రూపొందించారు. దేశ వ్యాప్తంగా సైబర్, ఆర్థిక నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడి రూ. 30,211 కోట్లను ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రికి బాగ్చీ వివరించారు. ఇక రాష్ట్రంలో 2021లో రూ. 34 కోట్లు, 2022లో రూ. 117.50 కోట్లు, 2023లో రూ. 378 కోట్లు సైబర్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టం పోయారని తెలిపారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించి 66,507 ఫిర్యాదులు అందితే రూ. 974.12 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడించారు. 2025లో 64,048 ఫిర్యాదులు రాగా రూ. 828 కోట్లను సైబర్, ఆర్థిక, డిజిటల్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని బాగ్చీ చెప్పారు. ఇక విశాఖ విషయానికి వచ్చేసరికి 2019 నుంచి ఇప్పటి వరకు మొత్తంగా రూ. 304 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ షార్ట్ ఫిలింలను రూపొందించినట్టు విశాఖ సీపీ బాగ్చీ సీఎంకు వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి షార్ట్ ఫిలింలు రూపొందించినందుకు విశాఖ సీపీ ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ సాయి ప్రసాద్ సహా ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# విస్తృత అవగాహనతోనే విపత్తులకు కళ్లెం

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మార్చి,13,(మనం న్యూస్): విపత్తులపై ప్రజలు విస్తృత అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని.. ముందస్తు సిద్ధత, అప్రమత్తతతో ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా అధికార యంత్రాంగం, విపత్తు స్పందన-అగ్నిమాపక శాఖ, ఎన్డీఆర్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఫెమిలియరైజేషన్ ఎక్సర్సైజ్(ఫామెక్స్)-2026లో భాగంగా మాక్డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా భవనాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను కాపాడే విధానంతో పాటు ఫైర్ డెమో, వాటర్ డెమో నిర్వహించారు. అగ్నిప్రమాదాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి వచ్చిన అధునాతన పరికరాలు, ఫైర్ బాల్ పనితీరు, ఏబీసీ పౌడర్ ఆధారిత అగ్నిమాపక పరికరాలు, కమ్యూనికేషన్ ఎక్విప్మెంట్ల పనితీరును ప్రదర్శించారు. భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) కార్యకలాపాలపైనా అవగాహన కల్పించారు. కొండపావులూరు ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ ఇన్స్పెక్టర్ భూపేంద్ర కుమార్ సారథ్యంలో బృంద సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ విపత్తులపై సరైన అవగాహన, ముందస్తు సన్నద్ధతతోనే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనగలమని.. ఈ క్రమంలో సామాజిక చైతన్యం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, అగ్నిమాపక, పంచాయతీరాజ్, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ తదితర సమన్వయ శాఖల అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో నిరంతర అప్రమత్తత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేసవి నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే సత్వర స్పందన చర్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు భూపేంద్ర కుమార్, ఆటోనగర్ అగ్నిమాపక కేంద్ర అధికారి జి.రామారావు, ఎన్డీఆర్ఎఫ్ బృంద సభ్యులు కె.వెంకటేశ్వర్లు, ఎస్ఆర్కేజీ వెంకట్, ఐ.హరికృష్ణ, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

విజయవాడ,మార్చి13,(మనం న్యూస్): ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.పదో తరగతి పరీక్షల నిర్వహణపై శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఈవో ఎల్.చంద్రకళతో కలిసి కలెక్టరేట్‌లోని శ్రీ పీవీఎస్ రెడ్డి హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 13,909 మంది బాలురు, 13,451 మంది బాలికలు మొత్తం 27,360 మంది విద్యార్థులకు 149 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుందని.. విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచి అనుమతించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి డిజిటల్ వాచ్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొని రాకూడదన్నారు. పరీక్షా కేంద్రాలను నో మొబైల్ జోన్లుగా ప్రకటించడం జరిగిందని.. 144 సెక్షన్ అమలుచేయనున్నట్లు పేర్కొన్నారు. వెయ్యి మీటర్లలోపు జిరాక్సు షాపులు తెరిచి ఉండకూడదని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చన్నారు. ఎన్నడూ లేని విధంగా గౌరవ సీఎం, గౌరవ విద్యాశాఖ మంత్రివర్యుల దార్శనికతకు అనుగుణంగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్ఠంగా అమలుచేసి విద్యార్థులను పూర్తిస్థాయిలో పరీక్షలకు సన్నద్ధం చేశామని.. పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు లక్ష్మీశ తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ (9154970454) నంబరుకు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### అత్యంత పారదర్శకంగా పరీక్షల నిర్వహణ: డీఈవో ఎల్.చంద్రకళ

పదో తరగతి పరీక్షలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించడం జరుగుతుందని.. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్, విద్యుత్ వసతి, మంచినీరు, ఇతర అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు డీఈవో ఎల్.చంద్రకళ తెలిపారు. హాల్ టిక్కెట్లో పొందుపరిచిన సూచనలు పాటిస్తూ విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబరును ఆన్సర్ స్క్రిప్ట్ లేదా ఓఎంఆర్ షీ ఎక్కడా రాయకూడదని సూచించారు. 300 మంది సిబ్బందిని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థుల సబ్జెక్టు నైపుణ్యాలను పూర్తిస్థాయిలో మెరుగుపరిచి, పరీక్షలకు సన్నద్ధం చేసినట్లు డీఈవో ఎల్.చంద్రకళ తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న (సీడబ్ల్యూఎస్ఎన్) 193 మంది విద్యార్థులకు స్క్రైబ్లను ఏర్పాటు చేయడం జరిగిందని.. వీరికి గ్రౌండ్ ఫ్లోర్లోనే పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేశామని వివరించారు.



# అన్ని బీసీ కులాలకు అసెంబ్లీలో ప్రాతినిధ్యమే ముఖ్యమంత్రి లక్ష్యం

**తొలి తెలుగు కవయిత్రి మొల్ల ఎందరికో స్ఫూర్తి**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం**

**శాలివాహనుల సమస్యల పరిష్కారానికి కృషి**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**మొల్లమాంబకు ఘన నివాళులర్పించిన మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర**



విజయవాడ,మార్చి, ,13,(మనం బ్యూరో): బీసీ లలోన్ని అన్ని కులాలకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో పాటు,మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ... తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఆమె తెలుగు కవయిత్రి కావడం తెలుగు జాతి అదృష్టమన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ రచయిత్రి మొల్లమాంబ అని అన్నారు. సంస్క ృతంలోని వాల్మీకి రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలోకి తొలిసారి రచించిన ఘనత కవయిత్రి మొల్లమాంబదేనన్నారు. మొల్ల తన రచనలలో నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. నేటి తరం మహిళాలకు, కవయిత్రిలకు మొల్ల ఆదర్శనీయమన్నారు. మొల్ల రచనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మందరిపై ఉందన్నారు.

## బీసీలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం: మంత్రి సవిత




బీసీలకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆదరణ 1, ఆదరణ 2 పథకాలను అమలు చేసి, కుమ్మరులకు పనిముట్లను సీఎం చంద్రబాబు అందజేశారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో అమలు చేయనున్న ఆదరణ 3.0 లో విద్యుత్ తో నడిచే ఆధునిక పనిముట్లు అందజేయనున్నామన్నారు. బీసీల్లో ఉన్న కులాలన్నింటికీ అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ రాబోతోందని, బీసీ అభ్యర్థులకు మరోసారి ఉచితంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీకి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ తెలిపిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## మొల్ల స్ఫూర్తి ప్రధాత : ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

వాల్మీకి రామాయణాన్ని తెలుగలోకి రచించిన మొల్లమాంబ అందరికీ స్ఫూర్తి అని మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. ఆయా కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆలోచని అని అన్నారు. కేవలం కార్పొరేషన్లకు పాలక మండళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి నిధులు సైతం కేటాయిస్తున్నారన్నారు. నూతన బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రూ. 50 వేల కోట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను బీసీ సామాజిక వర్గీయులు వినియోగించుకుని, అభివృద్ధి పథంలో పయనించాలని మంత్రి ఆకాంక్షించారు. ముందుగా తుమ్మలపల్లి కళా క్షేత్రం ఆవరణలో ఉన్న మొల్ల విగ్రహానికి మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజల్వన తో మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు సవితను, కొల్లు రవీంద్రను కుమ్మరి/శాలివాహన వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గద్దె అనురాధ, పాలకమండలి డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, కుమ్మరి/శాలివాహన సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుక

**అన్నదాత సుఖీభవ పథకం-రైతన్నలకు వరం**

**రైతన్నలు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**రైతు సంతోషంగా ఉంటే.. రాష్ట్రం ఆనందంగా ఉంటుంది**

**సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాము**

**జిల్లాలో మూడవ విడతగా రూ 89.85 కోట్లు 1,60,968 రైతులకు లబ్ధి**

**అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' మూడవ విడత కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి**



ఏలూరు/ ముసునూరు, మార్చి 13,(మనం ప్రతినిధి): ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో శుక్రవారం 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' మూడవ విడత కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. మంత్రితోపాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. నూజివీడు నియోజకవర్గం 35,529 మంది రైతులకు రూ 19.77 కోట్లు, ముసునూరు మండలం 8,205 మంది రైతులకు రూ 4.64 కోట్లు నమూనా చెక్కులను మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటే.. రాష్ట్రం ఆనందంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం రైతుకి అన్నివిధాలుగా వెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ 14 వేలు కలిపి మొత్తంగా రూ 20 వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరపున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతులు మీద, వ్యవసాయం మీద ఎంతో శ్రద్ధ ఉందని, దీని దృష్టిలో పెట్టుకుని చింతలపూడి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, దీనివల్ల ఈ ప్రాంత సుమారు 2 లక్షలు ఎకరాలకు సాగునీరు, 10 నుండి 15 వేలు మంది రైతులకు మేలు జరుగుతుందని, ఈ ప్రాంత భూములకు మంచి విలువ పెరుగుతాయని ఆలోచనతో ఆరోజు ఒక మంచి కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. గత ప్రభుత్వం చింతలపూడి ప్రాజెక్టు పనులు గాలికి వదిలేసారని రూ 4 వేల కోట్లు బూడిదలో పోసిన పన్నీరు చేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చంద్రబాబుకి పేరు వస్తుందని గత పాలకులు విషపు ఆలోచనలుతో ప్రాజెక్టు పనులు పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే చింతలపూడి ప్రాజెక్టుకు ఉన్న కేసులు సుప్రీంకోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు తేగలిగామని అన్నారు. త్వరలో చింతలపూడి ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు చిరకాల కోరికను నెరవేర్చి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాలువలు, చెరువులు, డ్రైన్ల నిర్వహణను పట్టించుకోని కారణంగా చిన్నపాటి వర్షాల కారణంగా గ్రామాలు ముంపునకు గురయ్యేవన్నారు. జలధార కార్యక్రమం కింద ఏప్రిల్ 1వ తేదీ నుండి 90 రోజులపాటు కాలువలు, చెరువులు, డ్రైన్ల నిర్వహణ పనులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను రూ 1654 కోట్లను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. నాడు రైతులు పండిన ధాన్యమును సొమ్మును 6 నేలల వరకు రైతులకు జమ అయ్యేదికాదని, .నేడు కూటమి ప్రభుత్వంలో రైతులు ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకోవడంతోపాటు 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీపై వ్యవసాయ ఆధునిక యాంత్రికరణ పరికరాలు వంటివి ఎన్నో ఎగ్గొట్టి వ్యవసాయ శాఖను మూత వేసి రైతులను గాలికి వదిలేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు క్షేమం, సంక్షేమమే ధ్యేయంగా రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వానికి రైతాంగం అంతా ఆశీర్వదించాలని మంత్రి కొలుసు పార్థసారథి కోరారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హులు అయిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ-4 పిఎం కిసాన్ మూడవ విడత రూ 6 వేలు సాయం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఎక్కడయినా ఒకటి లేక రెండు పడకపోయినా ఆందోళన చెందవద్దని, సంబంధిత సచివాలయంలో గాని తహశీల్దారు కార్యాలయంలో సంప్రదించాలని వెనువెంటనే జమ అయ్యేలా చూస్తామని అన్నారు. ఈ పంట నమోదు ఆన్లైన్ అగుటవలన వ్యవసాయ రంగంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్రతి రైతు టెక్నాలజీని ఉపయోగించి వ్యవసాయం చెయ్యాలని, డ్రోన్లు, ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలు సబ్సిడితో పొందవచ్చునని తెలిపారు. 40 డ్రోన్ల పంపిణీ లక్ష్యానికి గాను 52 డ్రోన్లు రైతులకు అందించామన్నారు. పకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వెయ్యాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం పొందవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్య వంతమైన సమాజాలుగా తీర్చిదిద్దుటకు రైతులు తమ వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. వ్యవసాయం చేయాలంటే ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందుపుచ్చుకుని ప్రతి రైతు లాభసాటి వ్యవసాయాన్ని చేసుకోవాలని సూచించారు. కోకో, ఆయిల్ ఫామ్ లు వేసుకుని రైతులు అధిక లాభాలు పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ, సహకారాలు అందించుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. నూజివీడు మామిడికి ఉన్న ఇబ్బందులను తొలగించి నూజివీడు మామిడి బ్రాండు ఇమేజీని మరింత పెంచేలా కృషి చేస్తామని, మామిడి రైతులకు 30 లక్షల ఫ్రూట్ కవర్లు అందిస్తున్నామన్నారు. అన్నారు. జిల్లాలో 500 వుడ్ ప్రాసెసింగు యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించమని, యువతీ, యువకులు ముందుకు రావాలని, కావలసిన మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో రైతులు పండిస్తున్న లేదా తయారు చేయుచున్న సేంద్రియ సహజ సిద్ధమైన ఉత్పత్తులు రైతు వివరాలను ఆన్లైన్ ప్లాట్ఫామ్ (వెబ్ పోర్టల్) 'ఏలూరు రైతు సంపద'. ఈ పోర్టల్ నందు పొందుపరచడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆన్లైన్ ప్లాట్ఫామ్ (వెబ్ పోర్టల్) 'ఏలూరు రైతు సంపద' ఈ పోర్టల్ ను వినియోగించు కోవాలని కోరారు. ఈ పోర్టల్ నందు సింద్రీయ మరియు సహజ సిద్ధమైన వివిధ రకాల బియ్యం, తేనే, పసుపు, మిరియాలు, పచ్చళ్ళు, గృహ వినియోగ వస్తువులు ఉంచటం జరిగినది. ఆసక్తి కలిగిన వారు ఈ లింకు https://www.elurarythusampada.in/ ద్వారా క్రయవిక్రయాలు జరపవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష, ఉద్యానవన శాఖ అధికారి షాజా నాయక్, ఎంఐపి పీడీ రామ్మోహన్, ఎంపిపి కె. భవాని, సర్పంచ్ రాధిక, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, రైతు సంఘాలు నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, ఉద్యానవన రైతులు ఏర్పాటుచేసిన స్టాలల్స్ ను మంత్రి పార్థసారధి, కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న అన్నదాతా సుఖీభవ, పి .ఎం. కిసాన్ పంపిణీ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజలు వీక్షించారు.

# ఉద్యోగు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు అందజేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



అమరావతి, మార్చి,13,(మనం ప్రతినిధి)ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక శాఖను మరింత బలోపేతం చేసే దిశగా కొత్తగా నియమితులైన 28 మంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు మరియు 3 మంది జూనియర్ అసిస్టెంట్లకు సచివాలయంలోని 5 బ్లాక్ లో కాన్ఫరెన్స్ హాల్ నందు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.కార్మిక శాఖను సమర్థవంతంగా నడిపించడానికి మరియు కార్మికులకు మెరుగైన సేవలు అందించడానికి కొత్తగా నియమితులైన అధికారులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. నూతనంగా నియమితులైన అధికారులందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. కార్మికుల హక్కులను రక్షించడం తమ ప్రధాన బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని అన్నారు. పరిశ్రమలు మరియు కార్మికుల మధ్య సమతుల్యతను కాపాడుతూ కార్మిక చట్టాల అమలులో పారదర్శకతతో వ్యవహరించాలని పేర్కొన్నారు.కార్మిక సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికుల నమోదు మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ధర్మమని పేర్కొన్న మంత్రి, ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందన్నారు. నూతనంగా నియమితులైన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ కమిషనర్ గంధం చంద్రుడు, జాయింట్ కమిషనర్ లక్ష్మీనారాయణ కొత్తగా నియామక పత్రాలు అందుకున్న ఏఎల్ఓ లు, అధికారులు పాల్గొన్నారు.

# త్యాగం,దాతృత్వం,సమానత్వం ఐక్యతే రంజాన్ ప్రత్యేకత

### ప్రముఖ పారిశ్రామిక వేత కోగంటి సత్యం



విజయవాడ రూరల్,మార్చి, 13,(మనం న్యూస్): పేద ముస్లింలకు హజ్రత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో రంజాన్ తోఫా పంపిణీ చేసిన కోగంటి సత్యం కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం సౌజన్యంతో ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. శుక్రవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం తోఫా పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోగంటి సత్యం మాట్లాడుతూ సమానత్వం ఐక్యత రంజాన్ యొక్క ప్రత్యేకత అని అన్నారు. తమకు ఉన్న దాంట్లో సాటివారికి సహాయపడుతూ... వారికి కష్టాలలో అండగా నిలవడం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. పేద ముస్లింలకు రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. అల్తాఫ్ బాబా మాట్లాడుతూ నిస్వార్థంతో సేవా కార్యక్రమాలకు చేస్తూ అండగా నిలవటం కోగంటి సత్యం ప్రత్యేకత అన్నారు. ఎలాంటి స్వార్థం, లాభపేక్ష లేకుండా ఎప్పుడు ఆయన సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ఆ అల్లా ఆయనకు పూర్తి ఆయురారోగ్యాలు యోగక్షేమాలు ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. సత్యం ను ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సన్మానించారు. తోఫా పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు అల్తాఫ్ బాబా భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రహీమ్, తిరుపతి సురేష్, తబరేజ్, జైనుల్,ముద్దాడ సూరిబాబు,గరికపాటి జై పాల్,బాబురావు, బొంగు వాసు, దేశెట్టి బాబురావు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







విజయవాడ, కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ముందస్తుగా నిర్వహించిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అగ్నికుల క్షత్రియులు కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు చిలకలపూడి పాపారావు మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను - (విజయవాడ, మనం న్యూస్)

















# కృష్ణా జిల్లా సూరంపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన జిల్లా కూటమి నేతలు, అధికారులు



